క్లుప్తంగా

నేడు వై.రామవరంలో గడప గడపకు

వై.రామవరం: మండల కేంద్రంలోని శనివారం మధ్యాహ్నం 2గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు పాల్గొంటారని, పార్టీ శ్రేణులు తరలివచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

క్రమశిక్షణ అలవర్చుకోవాలి


బొడ్డగొందిలో విద్యార్థులకు పలకలు అందజేస్తున్న సర్పంచ్ భాగ్యవతి, నేతలు

ముంచంగిపుట్టు: విద్యార్థి దశలోనే క్రమశిక్షణ అలవర్చుకోవాలని జర్రెల సర్పంచ్ నాయకం భాగ్యవతి అన్నారు. మండలంలోని జర్రెల పంచాయతీ మండిభ, బొడ్డగొంది, మంచంరాయి, చెరువువీధి, కొత్తూరు గ్రామాల్లో జీటీడబ్ల్యూ, టీబ్ల్యూ పాఠశాలలను ఆమె శుక్రవారం సందర్శించారు. తన సొంత సొమ్ముతో విద్యార్థులకు పలకలను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. నాయకులు సురేష్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు దాణా గిన్నెలు


పాడి రైతులకు దాణా గిన్నెలు పంపిణీ చేస్తున్న స్థానిక పాలకేంద్రం నిర్వాహకులు

రాజవొమ్మంగి: స్థానిక ఎంపీఏసీ పాలకేంద్రం ద్వారా నిర్వాహకులు 100 మంది పాడి రైతులకు దాణా గిన్నెలు శుక్రవారం పంపిణీ చేశారు. వెన్న శాతం ఎక్కువగా వుండే నాణ్యమైన పాలదిగుబడికి అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతులను సూపర్‌వైజర్ కర్ణం రవి వివరించారు. పాడి రైతులకు మందులు, పశువుల దాణా సబ్సిడీపై అందజేస్తున్నట్టు ఆయన తెలిపారు వైఎస్సార్‌సీపీ నాయకుడు కుశరాజు, రైతు గ్రూపు లీడర్ చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి


దోమతెరల వినియోగాన్ని పరిశీలిస్తున్న వైద్యసిబ్బంది

గంగవరం: గంగవరం గ్రామంలో ఫ్రైడే డ్రైడేలో భాగంగా స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ఓ.భావన ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. డాక్టర్ భావన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని, దోమతెరలు వినియోగంచాలని సూచించారు. సిబ్బంది విజయలక్ష్మి, శ్రీనివాసు, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు


డాక్టర్ ఎమ్.గౌతమీను సన్మానిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

వై.రామవరం: వై.రామవరం సీహెచ్‌సీ నుంచి బదిలీపై ప్రత్తిపాడు వెళ్లిన ఆస్పత్రి సూపరింటెండెంటు ఎమ్.గౌతమికు ప్రస్తుత సూపరింటెండెంటు డాక్టర్ రాహుల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఆమె అందించిన సేవలను కొనియాడారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గుడ్ల త్రిమూర్తులు, వై.రామవరం, అడ్డతీగల, చవిటిదిబ్బలు వైద్యాధికారులు జీవన్, మధులత, అనూష, నరేంద్ర, దినేష్, రిటైర్డ్ టీచర్ కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం


భీరం గ్రామంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి


లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేస్తున్న అరకు ఎమ్మెల్యే పాల్గుణ, జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర తదితరులు

జి.మాడుగుల: మండలంలోని నుర్మతి, భీరం సచివాలయాల పరిధిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పాల్గొని లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఆమె మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరమవుతున్నాయన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 1,23,000 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలను ఉచితంగా జారీ చేసినట్టు తెలిపారు. ఒక్క రోజులోనే ధ్రువపత్రాలను జారీ చేయడం దేశ చరిత్రలోనే గొప్ప విషయమన్నారు. మండలంలో కోట్లాది రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. మండల ప్రత్యేక అధికారి, డీపీఆర్వో గోవిందరాజులు మాట్లాడుతూ అర్హులందరికీ ధ్రువపత్రాలు మంజూరువుతున్నాయన్నారు. నుర్మతిలో–1762 మందికి, భీరంలో–465 మందికి ధ్రువపత్రాలను అందజేశారు. ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు, తహసీల్దార్ కె.అప్పలస్వామి, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచ్‌లు సూరిబాబు, రత్నకుమారి, కిముడు రాంబాబు, సీదరి కొండబాబు, ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

డుంబ్రిగుడ: మండలంలోని సాగర, కురిడి పంచాయతీల్లో ఎంపీడీవో ఉషారాణి, తహసీల్దార్ నాగమ్మ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సాగర పంచాయతీ కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర హాజరై లబ్ధిదారులకు మంజూరైన వివిధ రకాల ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ పథకాలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని సీఎం జగనన్న ప్రవేశపెట్టారన్నారు. లబ్ధిదారులకు కావల్సిన పత్రాలను త్వరితగతిన అందజేస్తున్నారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జెడ్పీటీసీ జానకమ్మ, సర్పంచ్‌లు తొడమ్మ, లచ్చు,ఎంపీటీసీ దేవాదాస్, నాయకులు మోహన్, లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు/జీకే వీధి/చింతపల్లి/రంపచోడవరం/అడ్డతీగల/గంగవరం/వై.రామవరం/దేవీపట్నం: జిల్లాలోని వివిధ మండలాల్లో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ముంచంగిపుట్టులో తహసీల్దార్ నర్సమ్మ, సర్పంచ్‌లు గంగాధర్, వసంత, నీలకంఠం, బీసీ డైరెక్టర్ మణి, జీకే వీధిలో ఎంపీపీ కుమారి, జెడ్పీటీసీ శివరత్నం, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, చింతపల్లిలో ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య, ఎంపీడీవో ఆశాజ్యోతి, తహసీల్దార్ లచ్చాపాత్రుడు, సర్పంచ్‌లు పుష్పలత, లలిత, రంపచోడవరంలో ఎంపీడీవో హరికృష్ణ, సర్పంచ్ బొజ్జయ్య, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, అడ్డతీగలలో ఎంపీడీవో బాపన్నదొర, సర్పంచ్‌లు నూకరత్నం, చిన్నదేవుడమ్మ, గంగవరంలోఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీ రత్నం, తహశీల్దార్ శ్రీమన్నారాయణ, సర్పంచ్‌లు లీలావతి, సుబ్బలక్ష్మి, మొల్లేరు సొసైటీ డైరెక్టర్ సిద్దార్థ దొర, వై.రామవరంలో ఎంపీపీ ఆనందరావు, జెడ్పీటీసీ వెంకట లక్ష్మి, తహసీల్దార్ శ్రీనివాసరావు, డీటీ సుధాకర్, దేవీపట్నంలో ఎంపీపీ మురళీ, జెడ్పీటీసీ సత్యవేణి, తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ కె.రత్నకుమారి, నేతలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లి, రంపచోడవరంలలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

బాధిత కుటుంబానికి సాయం


వెదుళ్లకొండ అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సాయమందిస్తున్న నేతలు

అడ్డతీగల: అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన అడ్డతీగల మండలం వెదుళ్లకొండ నివాసి మడకం కృష్ణ కుటుంబానికి రాష్ట్ర రోడ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు శుక్రవారం సహాయం చేశారు. ఎమ్మెల్సీ అనంత బాబు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సూచనల మేరకు ఆ గ్రామాన్ని సందర్శించి బాధితులైన మడకం కృష్ణ కుటుంబాన్ని పరామర్శించినట్టు బత్తుల సత్యనారాయణ చెప్పారు.అనంతరం కృష్ణ కుటుంబానికి బియ్యం, పప్పుధినుసులు, నిత్యావసరాలు కొంత మేరకు నగదు సహాయం అందజేశారు. అగ్నిప్రమాద బాధితునికి సహాయం అందించిన వారిలో రాయపల్లి ఎంపీటీసీ సభ్యుడు సతీష్, సర్పంచ్ చెదల విశ్వనాథం, సచివాలయ కన్వీనర్ అర్జున్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సమస్య పరిష్కారం


మాట్లాడుతున్న తహసీల్దార్ అప్పలస్వామి, ఎస్‌ఐ శ్రీనివాస్

జి.మాడుగుల: మండలంలో కోరాపల్లి పంచాయతీ పినజాగేరి–పెద్దజాగేరి గ్రామాల మధ్య రోడ్డు నిమిత్తం నెలకొన్న వివాదం శుక్రవారం తహసీల్దార్ అప్పలస్వామి, ఎస్ఐ శ్రీనివాస్‌లు ఆధ్వర్యంలో సద్దుమణిగింది. ఇరు గ్రామాల మధ్య రోడ్డు కోసం గత కొన్ని రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయి. ఈ గొడవలు తీవ్రం కాకుండా ఇరువర్గాల గ్రామ పెద్దలతో తహసీల్దార్, ఎస్‌ఐలు మాట్లాడారు. ఇరు వర్గాలకు చెందిన పెద్దలు, ప్రజలకు సద్దిచెప్పి సమస్యను పరిష్కరించారు. దీంతో ఆయా గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొంది. జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నుర్మని మత్స్యకొండంనాయుడు, నాయకుడు పెదబాలన్న పాల్గొన్నారు.

రైతులకు సూచనలు


ఊబలగరువులో లైన్ షోయింగ్ పద్ధతిలో వరినాట్లు వేస్తున్న గిరిజన రైతులు

జి.మాడుగుల: సింగర్భ పంచాయతీ ఊబలగరువు, భీరం పంచాయతీ ఆగంపాడు, బొయితిలి పంచాయతీ కేంద్రంలో గ్రామైఖ్య సంఘంలో గల వరి రైతులకు ప్రకృతి వ్యవసాయంపై ప్రకృతి వ్యవసాయ విభాగం రైతు సాధికార సంస్థ ఎం.నిట్టాపుట్టు, భీరం యూనిట్ ఇన్‌ఛార్జీలు ఎం.ప్రసాద్, రామలింగం శుక్రవారం అవగాహన కల్పించారు. లైన్‌షోయింగ్ పద్ధతిలో వరి నాట్లు వేయికోవాలన్నారు. నాట్లు వేసే ముందురోజు బీజామృతం తయారీ చేసి వరి నారు శుద్ధి చేసుకోవాలని సూచించారు. రసాయన ఎరువులు, పురుగుల మందులు వాడకుండా ప్రకృతి సేంద్రియ పద్ధతిలో జీవామృతం, కషాయాలు వినియోగించాలన్నారు.వెంకట్, మత్స్యమ్మ, పాపారావు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వ కోయభాష దినోత్సవం


పేగలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీ నాయకులు

చింతూరు: మండలంలోని పేగ గ్రామంలో విశ్వ కోయభాష దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పాయం చంద్రయ్య మాట్లాడుతూ కోయభాషను జాతీయ భాషగా గుర్తించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆదివాసీ చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలని కోరారు. చిడుమూరులో జరిగిన కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకుడు బాలకృష్ణ మాట్లాడుతూ కోయభాషను రక్షించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. కోటేశ్వరరావు, దూలయ్య, పుల్లమ్మ, చిన్నబ్బి, చంద్రయ్య, అశోక్, రాంబాబు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా


ఎస్.పెదబయలులో గ్రామస్తులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి

జి.మాడుగుల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు పేద, బడుగు, బలహీన వర్గాల వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలో సొలభం–1సచివాలయం పరిధిలో ఎస్.పెదబయలు, కొత్తకుండలు, వనభరంగిపాడు, సొలభంకొత్తూరు, తాసరుబయలు గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం జరిగింది. ఆయా గ్రామాల్లో 180 గడపలను ఆమె సందర్శించారు. పలు సమస్యలను స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి గడపలోనూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమానికి మేము రుణపడి ఉంటామని ఎదురొచ్చి చెబుతున్న ప్రజానీకాన్ని చూస్తుంటే ఇటువంటి ముఖ్యమంత్రి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్నందుకు తనకు ఎంతో గర్వంగా ఉందని ఆమె అన్నారు. మహిళలు ఆర్థికంగా నిలబెడితే ఆ కుటుంబం అభివృద్ధి బాటలో పయనిస్తోందనే ఉద్దేశ్యంతో పథకాల్లో ప్రతీ లబ్ధిని మహిళల బ్యాంకు ఖాతాలకే దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా జమచేయడాన్ని ప్రజానీకం స్వాగతిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల సృష్టికర్త సీఎం జగనన్నకు అన్ని వర్గాలు అండగా నిలుస్తున్నాయన్నారు. సీఎం జగనన్న అందిరికీ విద్య అందేలా విద్యా వ్యవస్థలో అనూహ్య మార్పులు తీసుకొచ్చారన్నారు. అమ్మఒడి, విద్యా కానుక , విద్యా దీవెన, వసతి దీవెన, గోరుముద్ద తదితర పథకాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం తీసుకొచ్చారన్నారు. వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, సర్పంచ్‌లు ఐసరం హనుమంతరావు, కిముడు రాంబాబు, సీదరి కొండబాబు, ఎంపీటీసీలు చిన్నారావు, గబ్బాడి సన్యాసిదొర, మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు, సచివాలయ మండల కన్వీనర్ కళ్యాణం, నాయకులు చిరంజీవి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ ప్రారంభం


యార్లగడ్డ గ్రామ బాలికల ఆశ్రమ పాఠశాలలో దోమల మందు పిచికారీ పనులు చేస్తున్న సిబ్బంది


అప్పలరాజుపేటలో దోమల నివారణ మందు పిచికారీ పనులు చేస్తున్న సిబ్బంది

వై.రామవరం: మండలంలో జ్వరాలు ఎక్కువగా ఉన్న కారణంగా చవిటిదిబ్బలు పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లోని పాఠశాలల్లో శుక్రవారం నుంచి దోమల మందు పిచికారీను ప్రారంభించారు. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని యార్లగడ్డ గ్రామ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో దోమల మందు పిచికారీను మలేరియా టెక్నీషియన్ పల్లాల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు విస్తృతంగా దోమల మందు పిచికారీ పనులు చేయిస్తున్నట్టు తెలిపారు. ఏఎస్ఎమ్ గంగాభవాని పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని అప్పలరాజుపేట గ్రామంలో శుక్రవారం చేపట్టిన రెండో విడత దోమలమందు పిచికారీ పనులను ఎంపీడీవో యాదగిరీశ్వరరావు పర్యవేక్షించారు. దోమల నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన గ్రామస్తులకు వివరించారు. గ్రామంలో 89 ఇళ్లకు పిచికారీ పనులు పూర్తయినట్టు చెప్పారు. ఇన్‌చార్జ్ మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సోమరాజురెడ్డి, ఎంపీహెచ్‌ఈవో నాగవాసు, ఎంఎల్‌హెచ్‌పీ రామారావు, ఏఎస్ఎంలు గంగాభవాని, మహేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం


బావికి మరమ్మతు చేయిస్తున్న ఎంపీటీసీ మల్లికార్జున్

ముంచంగిపుట్టు: దార్రెల పంచాయతీ పెద్దపేట గ్రామంలో తాగునీటి బావి పాడవడంతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎంపీటీసీ మల్లికార్జున్‌ను పలువురు తెలియజేశారు. దీనిపై ఆయన స్పందించి మండల పరిషత్ నిధులు రూ.1.30లక్షలతో బావికి మరమ్మతు చేయించి, సమస్యను పరిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. నీటి సమస్య తీరడంతో పెద్దపేట స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు


దేగలపుట్టులో ఆరోగ్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ శిరీష, సిబ్బంది


గెమ్మెలిలో క్షయవ్యాధిపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ విఘ్నేశ్వరరావు


తంటికొండలోని శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ లిఖిత

ముంచంగిపుట్టు: దేగలపుట్టులో కిలగాడ వైద్యాధికారి డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 68 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు అందజేశారు. ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, నిల్వ ఆహారం తీసుకోవద్దని సూచించారు. సర్పంచ్ భాగ్యవతి, సూపర్‌వైజర్ కృష్ణవేణి, సిబ్బంది మోహన్‌రావు, వసుధ, ఈశ్వరమ్మ, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

క్షయపై అవగాహన

జి.మాడుగుల: గెమ్మెలి ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం టీబీ నివారణపై డాక్టర్ విఘ్నేశ్వరరావుపై అవగాహన కల్పించారు. దగ్గు, కఫం, రాత్రిపూట జ్వరం వంటి లక్షణాలుంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వంజరి, గెమ్మెలి, వంతాల, సొలభం, గడుతూరు గ్రామాలకు చెందిన క్షయవ్యాధి లక్షణాలు ఉన్న 49 మందికి కఫం పరీక్షలు చేశారు. సూపర్‌వైజర్ సదానం, భవ్య సంస్థ సూపర్‌వైజర్ ధనరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని తంటికొండ గ్రామంలో శుక్రవారం స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ లిఖిత ఆధ్వర్యంలో ఫ్యామిలి డాక్టర్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగి నిర్వహించిన వైద్య శిబిరంలో 50 మంది రోగులకు పరీక్షించి, మందులు అందజేసారు. సిబ్బంది లక్ష్మణ్, కృష్ణకుమారి, రమాభాయి, శ్రీనివాస్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు సెమిస్టర్ పుస్తకాలు


పెదబయలులో పాఠ్యపుస్తకాల సరఫరాను పరిశీలిస్తున్న ఎంఈవో పుష్ప


రాజవొమ్మంగిలో పాఠ్యపుస్తకాల స్టాక్‌ను పరిశీలిస్తున్న అధికారులు

పెదబయలు/వై.రామవరం/రాజవొమ్మంగి: ప్రభుత్వ పాఠశాలలకు రెండోవ సెమిస్టర్ పాఠ్యపుస్తకాలను సరఫరా చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బియ్యం సరఫరా పూర్తయిన తరువాత ద్వారా ఎండీయూ వాహనాల ద్వారా గ్రామాల్లోని పాఠశాలలకు పంపిస్తున్నారు. ఇందులో భాగంగా పెదబయలు, వై.రామవరం, రాజవొమ్మంగి మండల కేంద్రాలకు చేరిన పుస్తకాలను పలు ప్రాంతాలకు శుక్రవారం తరలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని ఎంఈవోలు పుష్ప, తాతబ్బాయిదొర, సూరారెడ్డి, తహసీల్దార్లు, సీహెచ్.శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యాచారి తదితరులు పుస్తకాల సరఫరా ప్రక్రియను పర్యవేక్షించారు.


వై.రామవరంలో స్టాక్‌ను పరిశీలిస్తున్న ఎంఈవో తాతబ్బాయిదొర, తహసీల్దార్ శ్రీనివాసరావు

వలంటీర్లపై తప్పుడు వ్యాఖ్యలు తగదు


ప్రసాద్

మారేడుమిల్లి : ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తున్న గ్రామ వలంటీర్లు, సచివాలయ వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తప్పుడు వ్యాఖ్యలు చేయడం తగదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎంపీటీసీ సభ్యుడు, మండల జేసీఎస్ కన్వీనర్ గొర్లె అనిల్ ప్రసాద్ (బాబీ) శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న స్వరాజ్య పరిపాలన కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేస్తుంటే అటువంటి వ్యవస్థపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజలకు సేవలందిస్తున్న వలంటీర్లపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

కలెక్టర్ దృష్టికి మండల సమస్యలు

చింతపల్లిరూరల్: మండలంలో పలు సమస్యలను జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య అన్నారు. వారు విలేకరులతో మాట్లాడుతూ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో బోరు, మండల కేంద్రంలో డ్రైనేజీ పనులు, కిటుముల పాఠశాల భవనం మరమ్మతు పనులకు నిధులు మంజూరు చేసినట్టు చెప్పారు. చింతపల్లి డిగ్రీ కాలేజీలో సీట్లు పెంపు విషయాన్ని తెలియజేశామన్నారు. సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

అరకులోయ రూరల్/పెదబయలు/జి.మాడుగుల/ముంచంగిపుట్టు: సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, అర్హత కలిగిన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లాలోని అరకులోయ, పెదబయలు, ముంచంగిపుట్టు, జి.మాడుగుల ప్రాంతాల్లో వీఆర్ఏలు, శుక్రవారం రిలే దీక్షలు చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. నాయకులు భగత్‌రాం, అప్పారావు, చంటి, సతీష్, సత్యనారాయణ, దేవిక, సింహాచలం, భీమరాజులు పరుశురాం, లోహితాస్ తదితరులు పాల్గొన్నారు.

చేతి బోరు ఏర్పాటు


చినార్కూరు నూతన సచివాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన చేతిపంపు

కూనవరం: చినార్కూరు పంచాయతీ పరిధిలోని వరద బాధితులు పునరావాస కేంద్రం వద్ద తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేతిబోరును శుక్రవారం ఏర్పాటుచేశారు. కేంద్రం వద్ద బాధితులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను ఎంపీపీ పాయం రంగమ్మ, సర్పంచ్ సున్నం అభిరామ్‌లు చింతూరు ఐటీడీఏ పీఓ సూరజ్ గనోరె దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఐటీడీఏ పీఓ యుద్ధప్రాతిపదికన గురువారం సచివాలయ కాంట్రాక్టర్ సురేష్ తో చేతిపంపు ఏర్పాటు చేయించారని వారు తెలిపారు.